క్లుప్తంగా

ఆర్థికసాయం



చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నవీళ్ల రజిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా గ్రామ పెద్దలు, దాతల సహకారంతో శుక్రవారం మృతురాలి భర్త యాకయ్యకు రూ.22,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యావంతులు అందె వెంకటేశ్వర్లు, బొమ్మెర సతీష్, వట్టె రవికిరణ్, రాజు, మొగిలి, స్వామి, కుమారస్వామి, బాబు, శ్రీనివాస్, షరీఫ్, విజేందర్ ఉన్నారు.

పెద్దమ్మతల్లి బోనాలు



దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు బోనాలతో, డప్పు చప్పుళ్లతో వెళ్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో బోనాలు చెల్లించి మొక్కలు సమర్పించారు. పిల్లాపాపలు చల్లగా ఉండాలని మత్స్యసంపద బాగుండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

మహాధ్వజారోహణం



నర్సంపేట: పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో రెండవ రోజు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పూజా మహోత్సవాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దేవిశ్మిశ్రా తాంత్రియ పద్ధతిలో గజాధ్వారోహణము చేయగా మంగళ వాయిద్యాలు, కుంకుమ, పుష్పాలతో ధ్వజారోహణ పతాకావిష్కరణ చేశారు. శ్రీరాంఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖరం, వంగేటి గోవర్ధన్, దొడ్డ రవీందర్, చింతల కమలాకర్‌రెడ్డి, బొద్దుల దివాకర్, భూపతి లక్ష్మినారాయణ, చింతల నిరంజన్, శ్రీరాముల శంకరయ్య, శాంతికుమార్, రమేష్, ఉన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని మైలారం, చక్రుతండాకు చెందిన గుగులోత్ అమర్‌సింగ్ శుక్రవారం మృతిచెందగా బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, మంత్రి కుమారుడు ఎర్రబెల్లి ప్రేమ్‌చందర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహం వద్ద నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి చేశా.. గెలుపు నాదే



చెన్నారావుపేట: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్ది



నెక్కొండ: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

- బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, ప్రత్యర్థులు ఎవరున్నా.. గెలుపు తనదేనని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని సూరిపల్లి, పత్తిపాక, రెడ్లవాడ, గొట్లకొండ, అలంకానిపేట, తోపనపల్లి, బొల్లికొండ, వెంకటాపురం, అప్పల్‌రావుపేటలతోపాటు పలు తండాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట : మండలంలోని గొల్లపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు మండల యూత్ ఇన్‌చార్జ్ కంది కృష్ణ చైతన్య, సర్పంచ్ బానోత్ రమేష్, ధరావత్ రమేష్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నర్సంపేట : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పలువార్డుల్లో శుక్రవారం స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రైతు కన్నీరు తుడిచిన ఏకైక ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి : ఆపదలో ఉన్న అన్నదాతల కన్నీరు తుడిచి రైతుకు అండగా నిలచిన ఏకైక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అని రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కూర్మాచలం అనిల్ అన్నారు. మండలంలోని వెంకటాపురంలో బీఆర్‌ఎస్ ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో ఎన్నారై యూఎస్‌ఈ అడ్వైజరీ బోర్డు మెంబర్ తన్నీరు మహేష్‌తో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మైనారిటీల మద్దతు పెద్దికే..

పెద్ది సుదర్శన్‌రెడ్డికే తమ పూర్తి మద్దతు ఉంటుందని మండల ముస్లిం మైనారిటీలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం గిర్నిబావిలో ప్రకటించారు.

పెద్దిని ఆదరించాలి

ఖానాపురం : దివ్యాంగులను పట్టించుకోని పార్టీలకు ఓట్లు వేయొద్దని నర్సంపేటలో పెద్ది సుదర్శన్‌రెడ్డికి దివ్యాంగులు ఓట్లు వేసి గెలిపించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్దికి మద్దతుగా శుక్రవారం ప్రచారం నిర్వహించారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉషాదయాళ్

వర్ధన్నపేట /రాయపర్తి : ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలో మల్లికార్జున గ్రామైక్య మహిళా సంఘం, రాంధన్‌తండాలో ఏరువాక రైతు ఉత్పాదక కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉషా దయాళ్ ప్రారంభించారు. అలాగే రాయపర్తి పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయపర్తి, ఏకేతండా, గన్నారం, సూర్యతండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఏఈఓ శిరీష, పీఏసీఎస్ స్టాఫ్‌అసిస్టెంట్ ఐత మల్లేష్, సిబ్బంది ఓరుగంటి రాకేష్, ఇన్‌చార్జులు మూనావత్ శంకర్, వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కొమురయ్య

వర్ధన్నపేట : సబ్ కమిటీల భాగస్వామ్యంతోనే మహిళా సంఘాలు బలోపేతం అవుతాయని డీఆర్‌డీఏ సీసీ గోలి కొమురయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గంగా గ్రామైక్య సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామైక్య సంఘాల సభ్యుల అభిప్రాయాల మేరకు సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడు సంస్థలు సుస్థిరత సాధిస్తాయన్నారు. సిబ్బంది కమిటీ సభ్యులకు తగిన సలహాలు, సూచనలు ఇస్తూ సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కమిటీల పనితీరులో సమాఖ్యల సిబ్బంది జోక్యం చేసుకోరాదన్నారు. ఈ సమావేశంలో సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు, సహాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్‌లు అందించాలి

- మండల నోడల్ ఆఫీసర్ జీవరత్నం



ఓటరు స్లిప్ అందిస్తున్న జీవరత్నం

చెన్నారావుపేట : గ్రామాల్లోని బీఎల్‌ఓలు ప్రతీ ఒక్కరికి ఓటరు స్లిప్‌లు అందించాలని చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, మండల నోడల్ అధికారి జీవరత్నం అన్నారు. ఈ మేరకు మండలంలోని జల్లీ గ్రామంలో ఓటరు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయ నాయకులకు ఓటరు స్లిప్‌లు ఇవ్వకూడదన్నారు. ఓటరు స్లిప్ అందించిన తర్వాత ఓటరుతో సంతకం తీసుకోవాలని తెలిపారు. అలాగే ఓటు వేసే సమయంలో ఏమేమి వెంట తెచ్చుకోవాలో అవగాహన కల్పించాలన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురిచేస్తే ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. క్లస్టర్ సూపర్‌వైజర్ అమ్జద్ ఖాన్, బీఎల్‌ఓ కొర్ర రజిత, శ్రీనివాస్ ఉన్నారు.

ఒకే రోజు పది ప్రసవాలు



ఆస్పత్రిలో జన్మించిన శిశువులతో వైద్యులు

వర్ధన్నపేట: సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచే విధంగా కృషి చేస్తున్నామని, మహిళలు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవ సేవలు, ఇతర వైద్య సేవలు పొందలాని వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వామి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఒకే రోజు పది ప్రసవాలు డ్యూటీ డాక్టర్లు స్వప్నలత, భరత్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించారు. ఇందులో ఆరు సాధారణ ప్రసవాలు కాగా నాలుగు సిజేరియన్ ప్రసవాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వామి మాట్లాడుతూ సమష్టి కృషితోనే సాధ్యమయిందన్నారు. జిల్లాలోనే వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి ఉత్తమ సేవల్లో ముందుండేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు సిస్టర్లు పద్మావతి, అన్నపూర్ణ, నిఖిల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నగదు పట్టివేత

వర్ధన్నపేట: ఎన్నికల విధుల్లో భాగంగా ఎస్ఎస్‌టీ బృందం శుక్రవారం రాత్రి డీసీ తండా సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.1,08,520 పట్టుకున్నట్లు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తొర్రూరుకు చెందిన ఆయిల్ వ్యాపారి కంబోజు శ్రీనివాస్ ఇల్లంద నుంచి తొర్రూరుకు ఓ వాహనంలో వెళ్తుండగా వాహనాన్ని తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.1,08,520లు లభ్యం కావడంతో వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి



వర్ధన్నపేట: పుట్టలో పాలు పోస్తున్న మహిళలు



రాయపర్తి: పూజలు చేస్తున్న మహిళలు



నెక్కొండ: పుట్ట వద్ద పూజ చేస్తున్న భక్తులు



గీసుకొండ: నాగేంద్రస్వామి ఆలయంలో పాల కావడులతో ప్రదక్షిణ చేస్తున్న స్వాములు

గీసుకొండ : మండలంలోని ఊకల్‌హవేలిలో గల ప్రసిద్ధ నాగేంద్ర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నాగుల చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాగా, పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్ష, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణంలోని శివాలయంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నాగుల చవితి పర్వదినం సందర్భంగా శుక్రవారం మహిళలు పుట్టల్లో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాయపర్తి : నాగులచవితి సందర్భంగా శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని పుట్టల వద్ద పాలు, పసుపు, కుంకుమ చల్లి మొక్కులు చెల్లించుకున్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : మండల కేంద్రంలోని పంచముఖాంజనేయ స్వామి ఆలయం, రైల్వే సబ్ స్టేషన్ సమీపంలో, మండలంలోని తోపనపల్లి గ్రామంలోని నాగమయ్య గుడిలో నాగుల చవితి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో వచ్చే మొదటి చవితిని పురస్కరించుకొని నాగుల చవితి వేడుకలు నిర్వహిస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

సంగెం : మండల కేంద్రంలోని సంఘమేశ్వరాలయం, కుంటపల్లిలోని రామలింగేశ్వరాలయం, చింతలపల్లిలోని భవాని శంకరాలయం, గవిచర్లలోని రామలింగేశ్వరాలయం, కాట్రపల్లిలోని సీతారామచంద్రస్వామి దేవాలయాల్లోని పుట్టల్లో శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో పాలు పోసి నాగుల చవితిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓట్ల కోసం మాయగాళ్లు వస్తున్నారు



హసన్‌పర్తి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్



హసన్‌పర్తి: ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

- బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేష్

హసన్‌పర్తి : నియోజకవర్గంలో ఇంతవరకు ఎప్పుడూ కనిపించని కొందరు మాయగాళ్లు ఓట్ల కోసం వస్తున్నారని, ఈక్రమంలో వారి మాటలను ప్రజలు నమ్మొద్దని బీఆర్‌ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హసన్‌పర్తి మండలంలోని భీమారం, ముచ్చర్ల, పెగడపల్లి, పలివేల్పుల గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం, రమేష్ మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల పాటు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి సేవ చేసినట్లు తెలిపారు. కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడినట్లు వివరించారు. అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ముందువరుసలో నిలిపినట్లు, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ అభ్యర్థికి నియోజకవర్గం గుర్తుకొచ్చిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్, బీఆర్‌ఎస్ నాయకుడు రాకేష్‌రెడ్డి, కార్పొరేటర్లు జక్కు రజిత, రవినాయక్, డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, అటికం రవీందర్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, దేవస్థాన కమిటీ చైర్మన్ లక్ష్మణ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ విజయ్, నాయకులు టీఆర్‌కే.రెడ్డి, నాయకపు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



వర్ధన్నపేట: పార్టీలోకి ఆహ్వానిస్తున్న మల్లేశం

వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లి, ల్యాబర్తి, రామవరం, వర్ధన్నపేట పట్టణం నుంచి పలువురు కార్యకర్తలు, మాజీ ఎంపీటీసీలు, బీజేపీ, టీడీపీ కార్యకర్తలు ఈగ మల్లేశం ఆధ్వర్యంలో గురువారం రాత్రి బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేయాలని కోరారు.

అభివృద్ధి చేశా.. చేయాల్సినవి ఉన్నాయి



పాలకుర్తి : వావిలాలలో మాట్లాడుతున్న మంత్రి



రాయపర్తి: మంత్రితో ముదిరాజ్ కులస్తులు

- బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి : నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పనులు చేశానని.. ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం వావిలాల, మల్లంపల్లి, కొండాపురం, దర్దేపల్లి, ముత్తారం, వల్మిడి, మంచుప్పుల, చెన్నూరు, విస్నూరు, విష్ణుపురి కాలనీ, తీగారం, లక్ష్మీనారాయణపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. సభలో మంత్రి ఎర్రబెల్లితో పాటు ఆయన సతీమణి ఉషాదేవి పాల్గొని మాట్లాడారు. తాగు, వ్యవసాయానికి సాగునీరు, 24 గంటలు విద్యుత్, రోడ్లు, పాఠశాలలకు నిధులు, వల్మిడి, బమ్మెర, పాలకుర్తిలో నిధులు మంజూరు చేసి కవులు, కళాకారుల నిలయాలుగా మార్చామని తెలిపారు.

ప్రజా సమస్యలను పరిష్కరించారు

ప్రజా సమస్యలను పరిష్కరించాలని చేసిన వినతి మేరకు ఎన్నో పనులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారని నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు తిరుపతిరెడ్డి అన్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేని వారికి మేము అభివృద్ధి చేస్తాం అంటే నమ్మే పరిస్థితి ఉండకూడదని అన్నారు.

మేలు జరిగే పనులను అర్థం చేసుకోవాలి

నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు ఎన్నో అభివృద్ధి పనులు చేశాడని ఉషాదయాకర్‌రావు అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, ఎన్నో సమస్యలు పరిష్కరించిన దయాకర్‌రావును ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి



తొర్రూరు రూరల్ : ఫత్తేపురంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్‌రావు

తొర్రూరు రూరల్: బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఆర్యోశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు కోరారు. శుక్రవారం మండలంలోని ఫత్తేపురం, కంఠాయపాలెం గ్రామాల్లో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. సమావేశాల్లో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సీతారాములు, ప్రమోద్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

ఈనెల 20న తొర్రూరులో నిర్వహించనున్న ముదిరాజ్‌ల ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ కర్నకల్ భిక్షపతి, కొత్తూరు రమేష్, బికుడు రాములు పిలుపునిచ్చారు.

మంత్రి ఎర్రబెల్లికి ముదిరాజ్‌ల మద్దతు

రాయపర్తి : బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మండలంలోని మైలారం గ్రామ ముదిరాజ్ కులస్తులు తెలిపారు. శుక్రవారం గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు మంత్రిని కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, ఉపసర్పంచ్ బాధ సారయ్య, ముదిరాజ్ కులస్తులతోపాటు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.



పాలకుర్తి: మాట్లాడుతున్న ఎర్రబెల్లి ఉషాదేవి

ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

దేవరుప్పుల : పాలకుర్తి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో ఏల సోమసుందర్ ఆధ్వర్యంలో దేవరుప్పులకు చెందిన ఎస్సీ ఉపకులానికి చెందిన నాగిళ్ల రాములు తదితరులతో కలిపి 30 మంది బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ జోగు సోమనర్సయ్య, పాల్గొన్నారు.

ప్రజాసేవకుడు దయాకర్‌రావుకు పట్టం కట్టండి

నిరంతరం ప్రజాసమస్యలపై స్పందించే ప్రజాసేవకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మరోసారి పట్టం కట్టాలని ఓయూ జేఏసీ, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు వడ్డె ఎల్లన్న, వేల్పుకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యాలయంలో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నలభై ఏళ్ల పైచిలుకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహిస్తూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి పాటుపడిన దయన్నకు ప్రజాదరణ కొదవలేదన్నారు. కాలంచెల్లిన పార్టీల మోసపూరిత విధానాలకు పాలకుర్తి ప్రజలు మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్‌వీ, జాక్ రాష్ట్ర నాయకులు బి. సుధీర్‌కుమార్, హరినాథ్, అందె రవి, రామకృష్ణ, యాకూబ్ పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు



పట్టుబడిన మద్యం బాటిళ్లను చూపుతున్న ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, పోలీసులు

నల్లబెల్లి : అక్రమంగా గుడుంబా, మద్యం తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి శుక్రవారం తెలిపారు.మేడపల్లి, కొండాపూర్ గ్రామాల్లో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనాలపై అక్రమంగా రవాణా చేస్తున్న 10 లీటర్ల గుడుంబా, రూ.7 వేల విలువ చేసే మద్యంతో పాటు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు లక్ష్మితండాకు చెందిన మూడు రాజేష్, కొండాపూర్ గ్రామానికి చెందిన గాదం రాజులపై కేసు నమోదు చేసి తహసీల్దార్ రాజేష్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ సదానందం, కానిస్టేబుళ్లు లింగస్వామి, రామ్మూర్తి, వాజిద్, సురేందర్, స్వర్ణలత, శివరాజ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance, KAZIPET branch I issue the following notice to general public my client intend to grant loan to Madishetty Nagaraju, S/o. Madishetty Sadashivudu, Resident of H.No. 13-1-101, Mattewada Warangal, Warangal by keeping the below mentioned property as security by way to registered mortgage. As such if anyone have any claims charges, mortgage, sale agreement court, attachments, court Disputes etc, shall be informed to the address mentioned below with in 7 (Seven) days from the date of the notice. Otherwise, later objections will not bind my client in the regard.

SCHEDULE OF THE PROPERTY : Open plot bearing Plot No. 3 admeasuring an extent of 222.22 Sq.Yards or 185.79 Sq.Mts, Situated in survey No's. 48 and 53 of Vishwanathapuram Village, Geesugonda Mandal, Warangal District situated within the limits of Gram Panchayat Board, Vishwanathapuram of Warangal District, which is within the limits of Registration District and Sub-District, Warangal (Fort) is bounded as follows: East: 20 Fts Wide Road, West: Agriculture Land of Naganaboina Yakaiah, North: Plot No. 2, South: Plot No. 4.

Sd/- NALLELLA SURENDER, B.A. LL.B
Advocate
Flat No. 301, H.No. 1-8-489, Harsha Residency, Bala Samudram, HNK Dist, Wgl. TS. Cell: 9849365117

రాహుల్ సభకు తరలిన కార్యకర్తలు



చెన్నారావుపేట : ఏఐసీసీ సభ్యుడు రాహుల్ గాంధీ నర్సంపేటలో నిర్వహించిన సభకు మండలంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజలు శుక్రవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబెల్లి : నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పాల్గొన్న కార్నర్ మీటింగ్‌కు శుక్రవారం మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. వాహనాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.